

కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలు తేవాలని జడ్చర్ల డివిజన్ అధికారి విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని వస్పులలోని బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు సర్పంచ్ మధుసూదన్ రెడ్డితో కలిసి నోట్‌బుక్స్, దుపట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు వసతి గృహాలు దేవాలయం లాంటిదని పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం వసతి గృహాలు ఏర్పాటు చేసి ఉచిత విద్యతోపాటు నాణ్యమైన భోజనం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హరితహారంలో భాగంగా వసతి గృహంలో మొక్కలునాటారు. హెచ్‌ఎం సుధాకర్, ఏ ఎస్‌డీవో విష్ణువర్ధన్, వార్డెన్ బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 గురువారం 29 జూన్ 2023

ముస్తాబైన ఈద్గా

కందనూలు: జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా ఈదుల్ అజహ ప్రత్యేక నమాజ్ కోసం ముస్తాబుచేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అధికారులు ఈద్గాకు పెయింటింగ్‌తో పాటువర్షంతో నేల తడిచి ఉండడంతో స్టోన్ చిప్స్, డస్ట్ పరిచి నమాజ్ చదవడానికి అనువుగా చదును చేశారు. నమాజ్ కోసం భక్తులకు ఇబ్బందులు కలగకుండా పెండల్స్, షామియానాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన, వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కమిటీ సభ్యులు, ముస్లిం ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. ఈద్గా వద్ద గురువారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక నమాజ్ ఈదుల్ అజహ ఉంటుందని జామే మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్ తెలిపారు. నిర్ణీత సమయానికి ఈదుల్ అజహ నమాజ్ ఉంటుందని సమయానికి ఈద్గా కు చేరుకోవాలని ఆయన కోరారు.

ఆదివాసీలకు అందని తాగునీరు

- ఆరుమండలాల్లో మంచినీటి కొరత..
- పడిపోతున్న భూగర్భ జలాలు.. ఎండిపోతున్న చెలిమెలు..
- విలవిల లాడుతున్న చెంచులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ తాగునీటి పథకంపై దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్లు ఫ్లెక్సీలు ప్రదర్శించారు. ముదురుతున్న ఎండలవల్ల భూగర్భజలాలు పడిపోతున్నాయి. దీంతో అటవీ ప్రాంతంలో ఉన్న చెలిమెలు, వాగులు ఎండిపోతున్నాయి. ముఖ్యంగా తాగునీరు లేక గిరిజనులు, చెంచులు విలవిల లాడుతున్నారు. తాగునీరు సరఫరా చేసి చెంచులను ఆదుకోవాలని పలుపార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. జూన్ ముగుస్తున్న ఆశించిన స్థాయిలో వర్షాలు లేక భూగర్భ జలాలు పడిపోతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధాన నీటి వనరులైన కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి వంటి రిజర్వాయర్లు అడు గంటాయి. శ్రీశైలం రిజర్వాయర్‌లో 34టీఎంసీలకు నీటిమట్టం పడిపోయింది. ప్రధానంగా నల్లమల అటవీ ప్రాంతంలో ఏజెన్సీలో తాగునీటి సమస్య తలెత్తింది. మైదాన ప్రాంతానికి వందల మీటర్ల ఎత్తున ఉన్న నల్లమలలో భూగర్భ జలాలు తక్కువ వర్షాకాలంలో అయితే వాగులు, చెలిమెల ద్వారా చెంచులు తాగు నీటిని వాడుకుంటారు. ఎండాకాలం ముదిరితే వాగులు, చెలిమెలు ఎండిపోతాయి. చెంచులకు తాగునీటి సమస్య ఏర్పడుతుంది. అమ్రాబాద్, మన్ననూర్, పదర, బల్మూర్, లింగాల మండలాల పరిధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఇక్కడ అత్యధికంగా చెంచులు, గిరిజనులే ఉంటారు. ప్రతి గడపకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామని చెబుతున్నా పాలకులకు నల్లమల గిరిజనుల సమస్య పట్టడం లేదు. వీరికి తాగునీటి అందించడంలో ఏమాత్రం చిత్తశుద్ధి చూపడం లేదు. చెంచులు కిలోమీటర్ల దూరం వెళ్లి బుగ్గల ద్వారా నీటిల తెచ్చుకొని తాగుతున్నారు. బల్మూర్ మండల కేంద్రంలో నివసిస్తున్న ఆదివాసీలకు నెలరోజులుగా తాగునీరు రావడం లేదు. మైదాన ప్రాంతంలోనే తాగునీరు రాకుం టే ఏజెన్సీ వాసుల పరిస్థితి ఏమిటని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నా యి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని పాలకులు సంబరాలు జరుపుకుంటున్నారు. నెలరోజులుగా వివిధ గ్రామాలకు తాగునీరు ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఈ గ్రామ ప్రజలకు ఏమీ సమాధానం చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నీటిని కొనుగోలుచేసి తాగుతున్నారు..

తాగునీరు లేక పలు గ్రామాల్లో ఫిల్టర్ చేసిన నీటిని కొనుగోలు చేసి తాగుతున్నారు. 10లీటర్ల బాటిల్‌కు 15రూపాయలు, 15లీటర్ల బిందెకు రూ.20 చొప్పున అమ్ముతున్నారు. ముఖ్యంగా జాతర్లు, మైసమ్మ ఉత్సవాల్లో నీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ సమస్యను అదిగమించడానికి అధికారులు ఎటు వంటి చర్యలు తీసుకోవడం లేదు. పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి మైసమ్మ దగ్గర నీటి సమస్య తీవ్రంగా ఉంది. దీంతో మినరల్ వాటర్‌ను కొనుగోలు చేసి తాగుతున్నారు. వేసవిలో మంచినీటిని ఎద్దడిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



మంచినీటిని అందించాలి..



ఏజెన్సీ ప్రాంతాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సమస్యను అదిగమించడానికి మిషన్ భగీరథను పున:రుద్ధరణ చేయాల్సి ఉంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విజయవంతంగా తాగునీరు అందిస్తున్నామని చెబుతున్నా పాలకులకు ఏజెన్సీ వాసుల తాగునీటి సమస్య కనిపించడం లేదా? ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ వాసుల తాగునీటి సమస్య తీర్చడానికి చర్యలు తీసుకోవాలి.

– సీపీఎం మండల కార్యదర్శి,
శంకర్ నాయక్, బల్మూర్

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న రిలే దీక్షలు, మూడోరోజుకు చేరింది. బుధవారం టీటీడీ కళ్యాణ మండపంలో కొనసాగుతున్న దీక్షలకు సూపర్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టన్న, జిల్లా నాయకులు చంద్రాయుడు, వనపర్తి జిల్లా అధ్యక్షుడు బాలగౌడ్, మహబూబ్నగర్ జిల్లా నాయకులు ముర్తుజ, పేటజిల్లా కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మద్దతు గా తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బుచ్చారెడ్డి, చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి, ఏఐ టీయూసీ నాయకుడు రామ్మోహన్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. తెలంగాణ ఉద్యమంలో స్కూల్ స్వీపర్లు కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలవుతున్న స్వీపర్ల సమస్యలు పరిష్కంచడంలేదని, ప్రభుత్వం స్వీపర్లపై సవితి తల్లి ప్రేమ చూపుతుందని వారు విమర్శించారు. నెలకు రూపాయలు 1623ల మరియు రూపాయలు 4000 తో కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్వీపర్ల బతుకులు అగమ గోచరంగా తయారయ్యాయని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి సీపర్లకు కనీస వేతనాలు రూ. 27 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి విజయకుమార్, పరమేశ్వర్, జయమ్మ, శోభారాణి, వెంకటమ్మ నాగమణి, జిల్లా అధ్యక్షులు వెంకటయ్యగౌడ్, నరసిం హులు, బాలనాగయ్య, రాములు, స్వీపర్లు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ- గండీడ్

మండల కేంద్రంలో బుధవారం రూ. 2 కోట్ల 80 లక్షల రూర్బన్ నిధులతో నిర్మించిన పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వారి పాల శీతలీకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాడి రైతులకు సబ్సిడీ లోన్స్ మరియు పాలకు గిట్టుబాటుధర విజయ డైరీ ద్వారా ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి మండల పాడి రైతులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో డీసీఎంఎస్ రైతుసేవా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, కలెక్టర్ జి.రవి నాయక్, తెలంగాణ స్టేట్ డైరీ చైర్మన్ సోమ భరత్ కుమార్, ఎంపీపీమాధవి రాజ్ కుమార్ రెడ్డి, జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,స్థానిక సర్పంచ్ చంద్రకళ నరేష్, మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, పాడి రైతులు విజయ డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

తండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీపీ



నవ తెలంగాణ- మిడ్జిల్

గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తండాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బరిగల సుదర్శన్ అన్నారు. బుధవారం మండలంలోని మంగళిగడ్డతాండా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణంకోసం మాజీ ఎంపీటీసీ మత్రు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటుచేయాలని ఎన్నో సంవ త్సరాల నుంచి లం బాడి హకల పోరాట సమితి, గిరిజనులు పోరాటాలు చేసిన గత ప్రభుత్వాలు పా లకులు తాండాలను పట్టించుకోలేదని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం తాండాలను ప్రత్యేక గ్రామపం చాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తెలిపారు. గిరిజ నులు పనిచేస్తున్న ప్రభుత్వానికి నాయకులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ ఎస్ జిల్లా నాయకులుబాలు, రమేష్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్, నాయకులు, పాం డునాయక్, శ్రీనునాయక్, వశ్యనాయక్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి



నవ తెలంగాణ- బాలానగర్

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను గురువారం శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సైశ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముస్లింలను పోలీసులు పిలిపించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులను సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ

నవతెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గేట్‌లోని శాస్త్ర స్కూల్ సమీపంలో దొంగ రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న తిమ్మినోపల్లి గ్రామానికి చెందినఅమీరిశెట్టి రమాదేవి మెడలోనుంచి పుస్తెలతాడు చోరీ చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితురాలు రమాదేవి వివరాల ప్రకారం.. తనకు వరుసకు వదిన పద్మతో కలసి తిమ్మినోనిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో కల్వకుర్తి వెళ్లేందుకు దొంగరోడు పైనుండి కొట్ర గేటుకు నడుచుకుంటూ వెళ్తుండగా చడి చప్పుడు లేకుండా పల్సర్ వాహనంపై ఇద్దరు దుండగులు మాస్కులు ధరించి వెనుకవైపు నుంచి వచ్చి దాదాపు 4 తులాల పూస్తే, పుస్తెలతాడు మెడపై నుంచి లాక్కెళ్లినట్లు రమాదేవి తెలిపారు. దీంతో రమాదేవికి కింద పడి స్వల్ప గాయాలు అయినా దుండగుని వెంబడిం చగా కొట్ర గేటు వైపు వాహనాన్ని వేగంగా తీసుకెళ్లిపోయేనట్లు రమాదేవి పేర్కొన్నారు. వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులు

- నోట్ పుస్తకాల పంపిణీలో మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ -మహబూబ్ నగర్

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలోని ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిపోతున్నాయని.. కార్పొరేట్ స్కూళ్లను తలపిస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హన్వాడలో మనఊరు- మనబడి పథకం ద్వారా అభివృద్ధి చేసిన ప్రభుత్వ పాఠశాలను చూసి అచ్చం కార్పొరేట్ పాఠశాలల ఉందంటూ ఢిల్లీ నుంచి అధ్యయనం కోసం వచ్చిన కేంద్ర బృందం ఆశ్చర్యపోయిందని మంత్రి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని షాసాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో షా సాబ్ గుట్ట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. షాసాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం మనఊరు -మనబడి పథకం కింద రూ. 50 లక్షలు మంజూరు చేశామని.. వచ్చే ఏడాదిలోగా ఈ పాఠశాల సైతం సర్వాంగసుందరంగా తయారవుతుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరిగిందని.. పక్కనే ఉన్న బీడీ కళాశాలలో నిరుపయో గంగా ఉన్న గదులను తమ కేటాయించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరగా.. వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమందించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఎన్ని నిధులైన కేటాయించి విద్యార్థులకు చక్కని సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామన్నారు. మహబూబ్‌నగర్‌లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా ట్యాంక్ బండ్ వద్ద హైదరాబాద్ వండర్ లా మాదిరిగా మినీ వండర్ లా ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. లండన్ ఐ తరహాలో అతిపెద్ద జాయింట్ వీల్ ఎంతో ఆకట్టుకుంటుందని అన్నారు. సస్పెన్షన్ బ్రిడ్జి పనులు ప్రారంభమ య్యాయి నెలరోజుల్లో పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో భారత సేవాశ్రమ సంఘం అధ్యక్షుడు మునీశ్వర నంద స్వామీజీ, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్లు కట్ట రవి కిషన్ రెడ్డి, తిరుమల రోజా వెంకటేష్, పాపారాయుడు, తాసిల్దార్ పార్థసారథి, ప్రధానోపాధ్యాయుడు సాయిబాబా, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహరావుకే దక్కిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, సీనియర్ నాయకుడు సీజే బేనహర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పీవీ నరసింహారావు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఓర్చుకున్నారని అన్నారు. బహుబాష కోవిదుడైన పీవీ నరసింహారావు ప్రపంచస్థాయి నాయకుల్లో చెప్పుకోదగ్గ వారని అన్నారు. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలితాలు ప్రస్తుతం దేశప్రగతికి కీలకంగా మారాయని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు ఎంతో కృషి చేశారని అన్నారు పీవీ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్ ఖత్రి, జగదీష్, అలీ , అనంతయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వంగూరు

మండలంలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన అంకురి లక్ష్మయ్య కుటుం బ సభ్యులకు క్యామ మల్లేష్ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థిక సాయాన్ని తంగెళ్ల భగవంతు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్యపల్లి వెంకటయ్య, వెంకటయ్య, శ్రీశైలం, మౌలాన్, అంకూరి బాలస్వామి, ఆర్యపల్లి గణేష్, రమేష్, వెంకటయ్య తుంగాని బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళలో ఇసుక తరలింపు..

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని రంగారెడ్డి పల్లి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న ఇసుక మాఫియా ప్రతిరోజు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డు లేకుండా పోయింది. ఎవరైనా ఇదేమిటి అని ప్రశ్నిస్తే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ఇసుకను తరలించడానికి సులువుగా ఉండాలని వాగులో జెసిబి లతో ఇసుకను ఒక దగ్గర డంపు చేసి అక్కడినుండి రాత్రి నుండి ఉదయం వరకు ట్రాక్టర్లో తరలిస్తున్నారు. ఇసుక మాఫియా పైఅధికారులు చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల పొలాల రైతులు అంటున్నారు.ఇలాగే ఇసుకను తోడేస్తుంటే చుట్టుపక్కల బోర్లలో నీళ్లు తగ్గుతాయని రైతులు వాపోతున్నారు. ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



ఫాకో మిషన్ ప్రారంభం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

వైద్యరంగంలో అభివృద్ధిని పోల్చాలంటే తెలంగాణకు ముందు తర్వాత అని నిర్వచించాల్సి వస్తుందని మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కంటి శుక్లాల తొలగింపు శస్త్ర చికిత్స కోసం రూ. 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఫాకో మిషన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుకు ముందు వందల సంఖ్యలో జిల్లా కేంద్రం నుంచి వైద్యం కోసం అంబులెన్సులో హైదరాబాద్ వెళ్లే పరిస్థితి ఉండేదని.. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి వైద్యం కోసం మహబూబ్‌నగర్‌కు రోగులు వచ్చారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 18 మంది వైద్యులు ఉంటే ఇప్పుడు 220 మంది, ఒక్క ఫార్మసిస్టు ఉంటే ఇప్పుడు 40మంది, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు ఉంటే 38 మంది రోగులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. నిత్యం వేలాది మంది రోగులకు అద్భుతమైన సేవలు అందిస్తున్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పనితీరుపై సక్సెస్ కథనాలను అందించాలని మంత్రి మీడియాను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, జీజీహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డా జీవన్, డా భాస్కర్, జీజీహెచ్ అడ్వైజర్లు లక్ష్మీసత్యంయాదవ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లస్థలాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం కొన్న భూమిని పేదలకు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ డిమాండ్ చేశారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాలపోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌ఐ హన్మంతుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 22, 27లలో దాదాపు 17 సంవత్సరాల క్రితం 14 ఎకరాల 36 గుంటలు భూమిని ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. నేటికీ పేదలకు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. అరులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేకుంటే పేదల సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు, రమణ, రాజు, బండారి మధు, రఫీ, ప్రమీల, కృష్ణయ్య రవి, రాము, కురిపి పాల్గొన్నారు.



బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సహకరించాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో తొమ్మిదో విడత ఆపరేషన్ ముస్కాన్‌పై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా ప్రమాదకర ప్రదేశాలలో పనిచేస్తున్నట్లైతే వారిని గుర్తించి రక్షించాలన్నారు. పనిచేయిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లల్ని ఎవరైనా వెట్టిచాకిరికి గురిచేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జులై 1 నుంచి జూలై 31వరకు నిర్వహించే 9వ విడత ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీసుల బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, సఖి సెంటర్, విద్యాశాఖ, వివిధ శాఖలు ప్రత్యేక బృం దాలు రంగంలోకి దిగి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటాయన్నారు. సిబ్బందితోపాటు ప్రజలు సహకరించాలన్నారు. బాలకార్మికులు కిరాణం షాప్‌లో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ.. రోడ్లపై వదిలివేయబడిన పిల్లలు, భిక్షాటన చేస్తున్న పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే గుర్తిస్తారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అధికారులు వారం రోజులకొకసారి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా చేపట్టి 212 కేసుల్లో, ఎంత మందిని ఏఏ వసతి గృహాలలో పంపించారు మొత్తం రిపోర్టును తమ దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా 1098 చైల్డ్ ప్రొటెక్షన్ నెంబర్ కు వచ్చిన కాల్స్ వివరాలను అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థకు అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు బంగారు జీవితాన్ని అందించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణరావు, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి నిరంజన్, ఎన్జీవోలు రామ కృష్ణ, అనాధాశ్రమం నిర్వాహకులు అధికారులు పాల్గొన్నారు.



ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

వనపర్తి : ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేకత శ్రద్ధ వహించాలని జిల్లా ఇన్చార్జి బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఐడీఓసీ కాంప్లెక్స్ లోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవ త్సరం ప్రారంభమైనందున వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని దానికి అనుకూలంగా మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వసతి గృహంలోని వంటగది ఇతర పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వసతి గృహంలోని సిబ్బంది సమయపాలన పాటిస్తూ విద్యార్థుల సమయానికి అనుగుణంగా భోజనాన్ని అందించా లన్నారు. అంతకు ముందు జిల్లా ఇన్చార్జి బీసీ అభివృద్ధి అధికారిగా బీరం సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పని చేస్తున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ సెలవు పై వెళ్లడంతో జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న బీరం సుబ్బారెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీఓ -19ను రద్దుచేయాలి



కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వంఅంగన్వాడీలపై తెచ్చిన జీవో నెంబర్ 19 రద్దు చేయాలని , అంగన్వాడీ టీచర్లకు మూడు లక్షలు, హెల్పర్లకు రెండు లక్షలు గ్రాట్యువిటీ ఇవ్వాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మండల పరిధిలోని ఆముడబాకుల గ్రామంలో అంగన్వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు , బీఎల్ఓలు సర్వేతో సతమతం అవుతున్నారని, బీఎల్ ఓ వేరే వాళ్ళని తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని ,కనీస వేతనం రూ. 26వేలు టీచర్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లురాధా, నిర్మల, విజయలక్ష్మి, శోభ, మమత, ఉదయ్ శ్రీ, సునీత, అనిత, ప్రమీల పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోం : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ వేతనం పొందుతున్న ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, కొత్తకోట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర, బాలికల పాఠశాలను సందర్శించి ఉదయాన్నే ప్రార్ధనలో పాల్గొని అందరినీ ఆశ్చర్య చకితులను చేశారు. పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. అందరికి ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్ లు, నోట్ పుస్తకాలు అందాయ అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వచ్చాయని విద్యార్థులు తెలిపారు. శ్రద్ధతో బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. బోర్డు పై రాసి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు బహూకరించారు. అంతకు ముందు కలెక్టర్ వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఆసుపత్రిలో ఉన్న పరిశుభ్రత, రోగులకు ఉదయాన్నే ఇచ్చే పాలు, బ్రెడ్ నాణ్యతను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది ఆప్యాయతతో పలకరించి వారికి అవసరమైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కొత్తకోటలో మున్సిపల్ వార్డులలో తిరుగుతూ పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఇతర సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని, ప్రతి వార్డుకు సిబ్బందిని కేటాయించి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. మరోమారు వచ్చినప్పుడు వార్డులు అన్ని పరిశుభ్రంగా కనిపించాలని హెచ్చరించారు. ప్రభుత్వ వేతనం పొందుతున్న ప్రతి ఉద్యోగి తన విధుల పట్లపూర్తి అవగాహన కలిగి ఉండి ప్రజలకు సేవ చేయాలన్నారు. అప్పుడే జిల్లా అభివృద్ధి తో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అన్నారు.కలెక్టర్ వెంబడి కొత్తకోట మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి : కలెక్టర్

- నేటి నుంచి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు



కొత్తకోట : ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ వేతనం పొందుతున్న ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర, బాలికల పాఠశాలను సందర్శించి ఉదయాన్నే ప్రార్ధనలో పాల్గొని అందరినీ ఆశ్చర్య పరిచారు. పాఠశాలలో ప్రార్ధనలో పాల్గొన్న అనం తరం విద్యార్థులతో ముచ్చటించారు. అందరికి ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్ లు, నోట్ పుస్తకాలు అందాయ అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అన్ని వచ్చాయని విద్యార్థులు తెలిపారు. శ్రద్ధతో చదువుకోవాలని కలక్టర్ విద్యార్థులకు సూచించారు. బోర్డు పై రాసి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు బహూకరించారు. అంతకు ముందు కలెక్టర్ వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఆసుపత్రిలో ఉన్న పరిశుభ్రత, రోగులకు ఉదయాన్నే ఇచ్చే పాలు, బ్రెడ్ నాణ్యతను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది ఆప్యాయతతో పలకరించి వారికి అవసరమైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కొత్తకోటలో మున్సి పల్ వార్డులలో తిరుగుతూ పారిశుధ్యం ను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఇతర సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని, ప్రతి వార్డుకు సిబ్బందిని కేటాయించి బాధ్య తలు అప్పగించాలని సూచించారు. మరోమారు వచ్చి నప్పుడు వార్డులు అన్ని పరిశుభ్రంగా కనిపించాలని హెచ్చ రించారు. ప్రభుత్వ వేతనం పొందుతున్న ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రజలకు సేవ చేయాలన్నారు. అప్పుడే జిల్లా అభివృద్ధి తో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, తహశీల్దార్ బాల్ రెడ్డి, ఎంఇఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీల హాజరు తగ్గింపుపై ఫిర్యాదు



వీపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు వారం రోజులు పని చేస్తే రెండురోజులు మూడు రోజులు ఒకరోజు హాజరు వేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర ఉండే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బాక్స్‌లో కూలీలు ఈజీఎస్ అంబుడ్స్ పర్సన్ పేరుమీద ఫిర్యాదు వేశారు. ఈ సందర్భంగా కూలీలు గతవారం ఉపాధి పథకంలో పనిచేసిన కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ ఆరు రోజులు పని చేస్తే రెండు రోజులు , ఒకరోజు, నాలుగు రోజు పనిచేసినట్లు మాత్రమే నమోదు చేయడం జరిగిందని ప్లే స్లిప్పులు ఇచ్చారని పేర్కొన్నారు బుధవారం గ్రామ సమీపంలో పని దగ్గరికి ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ రావడంతో గతవారం పనిచేసిన పని దినాల్లో ఎందుకు తగ్గించి రాశావని కూలీలు నిలదీశారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలపై అసభ్య పదజాలంతో దూషించడంతో కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండి అని నేనేం భయపడను ఏమైనా చేసుకోండి అని నిర్లక్ష్యంగా మాట్లాడారని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసిన పని దినాలను తగ్గించడమే కాకుండా నిర్లక్ష్యంగా మహిళ కూలీలను దూషించిన ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ రాతపూర్వకంగా ఫిర్యాదులు రాసి గ్రామపంచాయతీలో ఉన్న ఫిర్యాదు బాక్స్లో వేసినట్లు తెలిపారు. గురువారం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు కూలీలు పేర్కొన్నారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

రేవల్లి : ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని నాగపూర్ గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు పాఠశాలను కొనసాగిస్తున్నారు. చిన్న పిల్లల బడి ప్రభుత్వం కట్టించింది కానీ, అందులో ప్రధానోపాధ్యాయురాలు తో కలిపి ఒక టీచర్, ఒక సార్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మొత్తం ముగ్గురు ఉండగా, ఇందులో భగవద్గీత మేడం మధ్యాహ్నం 1.17 నిమిషాలకు స్కూల్ నుంచి ఎవరికి చెప్పకుండా లీవ్ లెటర్ పెట్టకుండా వెళ్ళిపోయిందని తెలిపారు. ఈ విషయమై ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంను అడుగగా.. భగవద్గీత మేడం చెప్పి వెళ్లింది.. మేడమ్ కి ఆరోగ్యం బాగాలేదని ఇప్పుడే వెళ్లిపోయిందని, బస్సులు సరిగా లేవని చెప్పారు.ఉపాధ్యాయుల హాజరు రిజిస్టార్‌ను అడుగుతే, బుక్కుతో మీకేం పని సార్. అలా చూపించకూడదు అని అన్నారు. పేద పిల్లలు ప్రభుత్వ స్కూల్లో చదువులు బాగా చేపుతున్నారనుకుంటే, ప్రభుత్వం ఇస్తున్న జీతాలు తీసుకొని సరిగా పిల్లలకు బడి చెప్పకుండా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాఠశాలకు సమయపాలన పాటించాలని కోరారు.

జూలై 2న ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్

- జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి



కొత్తకోట : విద్యార్థులు నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా, జులై 2వ తేదీన నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొనాలని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని నివేదిత కళాశాల లో విద్యార్థులకు ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ సంబంధించిన బ్రోచర్లు అందజేశారు. ఈ సందర్భంగా జీఎంఆర్ విద్యార్థులతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు ముందుగా 7661899899 గల నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చిన వెంటనే రిజిస్ట్రేషన్ వెబ్ లింక్ తో కూడిన ఒక ఎస్.ఎం.ఎస్ ను పొందుతారని, ఆ లింకు ద్వారా వారి వివరాలను అందులో జులై 1వ తేదీ లోగా ఎన్రోల్ చేసుకోవాలని కోరారు. పోటీలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రథమ బహుమతి ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతి స్మార్ట్ ఫోన్, తృతీయ బహుమతి ట్యాబ్ లెట్ తోపాటు ప్రతి నియోజకవర్గంలో 40 ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రోత్సాహక బహుమతులలో 10 స్మార్ట్ వాచ్లు, 10 ఇయర్ పాడ్లు, 10 హార్డ్ డ్రైవ్ లు,10 పవర్ బ్యాంకులు బహుకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళ టాపర్‌కు ప్రత్యేక బహుమతుల కింద ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌కి 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసి ఉంటుందని, సిలబస్ భారతదేశ భౌగోళిక చరిత్ర, స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సామాజిక ఉద్యమాల తోపాటు జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ వంటి అంశాల పైన పరీక్ష ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలీల డబ్బులు చెల్లించాలి

వీపనగండ్ల : జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీ. కృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో 4, 5 వారాలు అయినా నేటికీ కూలీలకు కూలి డబ్బులు రావడం లేదన్నారు గత సంవత్సరం కూడా ఒక గ్రామంలో 20 నుంచి 30 మంది దాకా కూలీల డబ్బులు వేల రూపాయలు పెండింగ్లో ఉన్నాయ న్నారు. కూలీల కు డబ్బులు రాక పోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం వలన కూలీలకు వసతులు కల్పిం చడం లేదన్నారు. పెం డింగ్ డబ్బులు, పని చేసిన కూలీల డబ్బులు , కూలీల వసతులు కల్పించాలని లేకుంటే కూలీల సమీకరించి ఆందోళన, పోరా టం చేస్తామని హెచ్చరించారు.

ఆర్యవైశ్య మహాసభ రాజకీయ వైస్ చైర్మన్‌గా గుంత మల్లేష్



నవతెలంగాణ- కొత్తకోట

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా కొత్తకోట మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని హైదరా బాద్ ఆయన ఛాంబర్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించిన అధ్యక్షులు, కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల సం తోషం వ్యక్తం చేశారు. నా వంతుగా ఆర్యవైశ్య కుటుంబం కొరకు శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ- వీపనగండ్ల

విధుల పట్ల అలసత్వం వేస్తే కార్మికులపై చర్యలు తప్పవని ఎంపీడీవో కథలప్ప హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న పను లను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో గ్రామ పంచా యతీ కార్మికులు నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. గ్రామాల్లోని ఇంటి ంటికీ తిరిగి తడి, పొడి చెత్త సేకరించాలని, కాలనీలో డ్రైనేజీలో ఉన్న చెత్తచెదారని తొలగించాలని, రోడ్లు పరిశుభ్రంగా ఉండేటట్లు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అన్నారు.

నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం : సీపీఐ

నవతెలంగాణ-త్మకూరు

అమరచింత మండలంలోని కొంకన్‌వానీపల్లె , మద్దూరు గ్రామాల మధ్య వాగుపై రాకపోకల నిమిత్తం నిర్మించిన బ్రిడ్జి నాసిరకంగా ఉన్నదని సీపీఐ నాయకులు ,జిల్లా కమిటీ సభ్యులు, కుదుపు గ్రామ సీపీఐ కార్యదర్శి మల్లేష్ ఆరోపించారు . బుధవారం బ్రిడ్జి నిర్మాణాన్ని వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని గ్రామ ప్రజల చేత ఎన్నో పోరాటాల ఫలితంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బ్రిడ్జి నిర్మాణంకు ఐదు లక్షలు కేటాయించారని, గత ఎనిమిది నెలల క్రితం బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారని, అయితే కాంట్రాక్టర్ 3 పైపులు రెండు సైడ్ గోడలతో బిడ్జి నిర్మాణం చేసి దానిపై మట్టి పోసి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణం నాసిరకంగా ఉన్నదని, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కొకన్ వానీపల్లి గ్రామ నాయకులు ఆటో అంజి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



జూలై 3న చలో కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- మహా ధర్నాకు సీపీఎం సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ - వనపర్తి

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జులై 3న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి మహాధర్నా కార్యక్రమానికి సీపీఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ తెలిపారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సీపీఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాసంఘాల పోరాటాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జులై 3న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి, మహాధర్నా కార్యక్రమానికి సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో చాలా మండలాల్లో, గ్రామాల్లో ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చారని, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 58 జీవో కింద ఎక్కడైతే ప్రభుత్వ స్థలాల్లో పట్టాలిచ్చిన ప్రజలు ఆక్రమణల్లో ఉంటే వారిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారని, కానీ ఈ రోజుకి కూడా జిల్లాలో, రాష్ట్రంలో ఎక్కడ రెగ్యులరైజ్ చేయలేదని, ఇల్లు లేని పేదలకు పట్టాలు ఇవ్వలేదని అన్నారు. గత 15 రోజుల నుండి ప్రజాసంఘాల పోరాటల వేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో 9 మండలాల్లో 100 గ్రామాలలో సర్వే చేయడం జరిగిందని, జూన్ 23, 24, 26 తేదీలలో వందలాది మంది ప్రజలు దరఖాస్తులు పెట్టి, ధర్నాలు చేశారని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అమరచింత మండలంలో గత తొమ్మిది నెలలుగా వందలాది మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకుని పోరాటం చేస్తున్నారని, జూన్ 26వ తేదీన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్సుయాత్ర అక్కడికి చేరుకుని భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించాలని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో 20 ఏళ్ల క్రితం పట్టాలిచ్చారని, పట్టాలు ఇచ్చిన ప్రజలకు ఇళ్ల స్థలాలు చూపించకుండా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో ఇండ్లు లేని పేదల కోసం పక్కా ఇండ్లు కేటాయించాలని కోరుతూ గతంలో రెండు పర్యాయాలు కలెక్టర్, మంత్రికి రెండు పర్యాయాలు, మక్తల్ ఎమ్మెల్యేకు రెండు పర్యాయాలు మెమోరాండాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదని, చివరి దశ పోరాటంలో భాగంగా జులై మూడవ తేదీన వేలాది మందితో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇండ్ల స్థలాలు ఉన్న ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు మొత్తం 15 లక్షల రూపాయలు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని, వృత్తి కులాలకు అందిస్తున్న లక్ష రూపాయలను వెంటనే ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, దళిత బంధు, మైనారిటీ బంధు, గిరిజన బంధు పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని తదితర డిమాండ్ల సాధనకై ప్రజాసంఘాల పోరాటల వేదిక ఆధ్వర్యంలో జులై 3న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి, మహా ధర్నా కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మండ్ల రాజు, మేకల ఆంజనేయులు, గోపి, నందిమల్ల రాములు, రాజు, దేవేందర్, రమేష్, సాయి లీల, పరమేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై శ్రద్ధ వహించాలి : కలెక్టర్



వనపర్తి : ప్రతి వ్యక్తి, ప్రతి వ్యాపార లావాదేవీలు బ్యాంకుతో అనుసంధానం అయి డిజిటల్ లావాదేవీలు జరిగేవిదంగా చూడాల్సిన బాధ్యత బ్యాంకర్ల పై ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ, సంప్రదింపుల సమావేశము ఏర్పాటు చేసి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో గత సంవత్సరానికి సంబంధించి మార్చి, 2023 నాలుగవ త్రైమాసికంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, సాధించిన ఫలితాల పై సమీక్ష నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు అనేక రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తుందని వాటికి రుణాలు అందించి ఉపాధి పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. యువత, మహిళలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న స్వయం ఉపాధి రుణాలు అవకాశాల పై అవగాహన కల్పించి సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో సారవంతమైన పొలాలు, పుష్కలమైన సాగు నీరు ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా పంట దిగుబడి సైతం బాగున్నందున రైతులకు ఉదారంగా రుణాలు ఇచ్చి మరింత ప్రోత్సహించాలని బ్యాంకర్లను సూచించారు. ఆధునిక పనిముట్లు, వాణిజ్య పంటల సాగుకు ప్రోత్సహించే విధంగా, ఇప్పటి వరకు బ్యాంకు రుణాలు తీసుకోకుండా నిరక్షరాస్యులు అయిన రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించి రుణాలు ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికే రుణాలు తీసుకున్న రైతుల నుంచి తిరిగి చెల్లింపులు సజావుగా జరిగే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ లావాదేవీల పై అవగాహన కల్పించాలన్నారు. చిన్న పాటి రుణాలు సైతం సకాలంలో తిరిగి చెల్లించని పక్షంలో వారి సిబిల్ స్కోర్ పడిపోయి పెద్ద రుణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది అనే విషయాలు రైతులకు, మహిళలకు వివరించాలన్నారు. ఇందుకు రైతు వేదికలను వాడుకోవాలని, ప్రతి మంగళ , బుధవారాల్లో రైతు వేదికల్లో జరిగే సమావేశాల్లో బ్యాంకర్లు, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా కొత్తగా వ్యాపార రంగంలో రావాలనుకునే వ్యాపారులకు ప్రోత్సహించి అవాసరమైన డీపీఆర్. ఏ విధంగా రూపొందించాలి, అవసరమైన డాక్యుమెంట్లు తదితర అంశాల పై బ్యాంకర్లు తమ సిబ్బందిని కేటాయించి అవగాహన కల్పించాలని సూచించారు. అప్పుడే నూతన వ్యాపారులు, పరిశ్రమలు వ్యాపార సంస్థలు జిల్లాలో ఏర్పడుతాయని చెప్పారు. ప్రతి వ్యక్తి, ప్రతి వ్యాపారి తాము చేసే లావాదేవీలు బ్యాంకు కు అనుసంధానంగా జరగాలని, డిజిటల్ లావాదేవీలు జరిగే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పీఎం.ఇ.జీ.పి. జిల్లాలో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పరిశ్రమలు, ఇతర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు సంవత్సరానికి జిల్లాలో దాదాపు రూ. 250 కోట్ల పై చిలుకు రుణాలు పొంది తిరిగి చెల్లిస్తున్నారని ఇది చిన్న విషయం కాదన్నారు. అందువల్ల వారిని వ్యాపార రంగంలో ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వీధి వ్యాపారస్తులకు ఇచ్చే రుణాలు మరింత విస్తరించాలని అదేవిధంగా తీసుకున్న వారి నుండి తిరిగి చెల్లింపులు సజావుగా జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు ఇచే సబ్సిడీ రుణాలు పెండింగ్ లేకుండా సత్వరమే మంజూరు చేయాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో మొండి బకాయిలు 4.63 శాతం ఉందని దీనిని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అధకారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు తమ లక్ష్యాలు బాగానే సాధిస్తున్నాయి కానీ జిల్లా ప్రజలు ఇంకా ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేకపోతున్నారని చెప్పారు. బ్యాంకర్లు తమకు నిబంధనలు ఉన్నప్పటికీ ని కాస్త ధైర్యం చేసి నూతన లబ్ధిదారులను ప్రోత్సహించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. తమ పరిధిని విస్తరించి మహిళలకు, విద్యార్థులకు స్వయం ఉపాధి పై అవగాహనతో పాటు బ్యాంకులు రుణాలు ఇస్తాయి అనే నమ్మకం కల్గించాలని సూచించారు. జిల్లాలో విద్యావంతులు, సారవంతమైన నేలలు, సాగు నీరు ఉందన్నారు. ఏ పంట వేసిన దిగుబడి బాగా వస్తుందని వాటికి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాల్సిన ఆవశ్యకత చాలా ఉందన్నారు. పాడి పరిశ్రమకు సైతం మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు సంపద సృష్టించడానికి, నూతన పారిశ్రామిక వేత్తలు రావడానికి ప్రోత్సహించేవారు కావాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఆర్.బి. ఐ యాల్.డి.ఒ వైభవ్ వ్యాస్, నాబార్డ్ డి.డి.యం షణ్ముఖ చారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్, డిక్కీ కోఆర్డినేటర్ సోమశేఖర్, ఎస్.బి. ఐ కంట్రోలర్ వెంకటేశ్వర్లు, యూనియన్ బ్యాంక్ నుండి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 29 జూన్ 2023



పరిశుభ్రత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

• ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ- తెలకపల్లి

మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వర్షాకాలం కావడంతో గ్రామాల్లో ఎలాంటి అంటురోగాలు ప్రబల కుండా ప్రత్యేక శ్రద్ధతో శానిటేషన్ పనులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పిచ్చికుక్కల, పందుల బెడద లేకుండా నివారించాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైన చోట డ్రైనేజీ, సీసీరోడ్లను గుర్తించి ప్రభుత్వం నుంచి మంజూరైతే వెంటనే పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రెడ్డపాకుల రమేష్, అతినారపు విజయలక్ష్మి, ఎంపీడీవో జే భాస్కర్, ఎంపీవో వెంకట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని గానుగట్టు తండాకు చెందిన శివ పేరిట మంజూరైన రూ. 10 వేల సీఎం సహాయనిధి చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బుధవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. వారి ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసు పత్రులు అన్ని ఇప్పటికే ఆధునికరించిందన్నారు. అత్యవసర అవసర పరిస్థితులలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయని ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కొండపైకి వాహనాలకు అనుమతి లేదు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్


గురువారం తొలి ఏకాదశి పర్వదిన పండుగ సందర్భంగా కొండపైకి ద్విచక్ర వాహనాలతో సహా అన్ని వాహనాలకు అనుమతి లేదని భక్తులు ఈ విషయాన్ని గ్రహించి సహకరించాలని ఆలయ చైర్మన్ కందూరు సుధకార్ బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకాదశి పర్వ దినం సందర్భంగా ఉమామహేశ్వర క్షేత్రంలోని కొండపైన ఉన్న స్వామి వారిని దర్శించుకొనుటకు భక్తులు పోటెత్తుతున్నందున, రద్దీని దృష్టిలో ఉంచు కొని దేవస్థాన కమిటీ నిర్ణయం మేరకు కొండపైకి టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్లను అనుమతించడం లేదన్నారు. భక్తులు విషయాన్ని గ్రహించి కొండ పైకి రాదలచుకున్న వారు అచ్చంపేట ఆర్టీసీ బస్టాండు నుంచి ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా ఉమామ హేశ్వర దేవస్థానం వరకు బస్సులలో రావాలని కోరారు.

రుణ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రభుత్వ రుణాలను స్వయం సహాయక మహిళా గ్రూప్లు వినియోగించుకోవాలని అడిషనల్ డీఆర్ ఓ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్లో మంగళవారం స్వయం సహాయక మహిళా గ్రూప్ సభ్యులకు రూ. 2 కోట్ల చెక్కును అందజేసి మాట్లాడారు.. మహిళల ఆర్థికాభివృద్ధి, ఆర్థిక స్వా వలంబన, అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాలను మహిళలు ఉపయోగిం చుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. బ్యాంక్ లింకేజీ ద్వారా అందించిన రుణాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు రుణాలను సకాలంలో చెల్లించి మరిన్ని ప్రభుత్వ పథకాల ఫలాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్డీఏ డీసీఎం అరుణ, ఏపీఎం రజిత, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ రాందాసు, ఫీల్డ్ అసిస్టెంట్ ఫారూఖ్ భాష, స్వయం సహాయక సంఘాల సీసీలు, మహిళ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి



కందనూలు: పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని బహు జన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా నోడల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. విచ్చలవిడిగా ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు వసూలుచేస్తున్న టువంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నోడల్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు ఎన్ చందు, సురేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లెలతీర్థంలో అన్నదానం

నవతెలంగాణ- కందనూలు

అమ్రాబాద్ మండల పరిధిలోని మల్లెల తీర్థం క్షేత్రంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఈ నెల29న అన్నదానం నిర్వహిస్తున్నట్లు మల్లి కార్జున సేవా సమితి బాధ్యులు వెంకటయ్య, నరేందర్, రమేష్ తెలిపారు. ప్రతి ఏడాది నాగర్‌కర్నూల్ మల్లికార్జున సేవాసమితి ఆధ్వర్యంలో మల్లెల తీర్థం క్షేత్రంలో తొలిఏకాదశిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను నిర్వహిస్తున్నామని ఈ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి పిలుపునిచ్చారు. బుధ వారం మండల పరిధిలోని జొన్నల బొగుడలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచా యతీ సెక్రెటరీ రాజుకు సమ్మె నోటీసును అందజేశారు. మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి మాట్లాడుతూ.. ఈ జులై 6నుంచి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిర వధిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మెను గ్రామ పంచాయతీ కార్మికులందరు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎల్ల స్వామి, రమేష్, మూడవ చిట్టెమ్మ, పుట్టపాక నరసింహలు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురైన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సీఎం ఆర్ ఎఫ్ పథకం ఒక వరం లాంటిదని జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మారేడుమాన్ దిన్నె గ్రామానికి చెందిన కందికొండ బాలస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి తెలపగా వెంటనే స్పందించి రూ. 25వేల ఎల్ వోసీని మంజూరు చేయించాడని ఆమె అన్నారు. ఈ ఎల్‌వోసీని ఎంపీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ బాధితుడికి అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



నవతెలంగాణ -కందనూలు

మాజీ ప్రధానమంత్రి, కీ.శే. పీవీ నర్సింహారావు జయంతిని నాగర్‌కర్నూల్ ఆధ్వర్యలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హౌసింగ్‌బోర్డ్ బస్ స్టాప్ వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని ఎన్నో వినూత్న సంస్కరణలతో నడి పిన ఘనత పీవీదని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి భూసం స్కరణలను చేపట్టిన మహనీయుడని అన్నారు. సాహిత్యరంగంలో తను అనువదించిన సహస్రఫన్ నవలకు కేంద్ర సాహిత్య అవార్డు అందుకొని బహుభాషా కోవిదుడిగా ప్రఖ్యాతి పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రఘునాథ్‌రావు, దుర్గి శ్రీకాంత్‌శర్మ, సభ్యులు జగన్ మోహన్ రావు, పి.రాజశేఖర్‌రావు, మురళీధర్, భరత్‌కుమార్, పెంటమరాజు, సురేందర్ రావు, రాజశేఖర్, శశికాంత్, వావిలాల రాజశేఖర్‌శర్మ, నాగనూలు పి. రామ్మోహన్ రావు, ప్రసాద్, పవన్, వంశీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణ లతో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడు అని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు. బుధవారం మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూళమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అచ్చంపేట రూరల్‌లో..

గిరిజనులకు పోడుపట్టాలివ్వాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్



అచ్చంపేట రూరల్‌లో..



కొల్లాపూర్‌లో..

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

దరఖాస్తు చేసిన ప్రతిగిరిజనులకు పోడుపట్టాలు ఇవ్వాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్. దేశ్యానాయక్ బుధవారం డిమాండ్ చేశారు. బుధ వారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సీపీఎం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇస్తామని కేసీఆర్ చెప్పి 9 సంవత్సరాలు పూర్తయినా నేటికి తెలంగాణ రాష్ట్రంలో పోడు పట్టాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం ఈ నెల 30న పోడు భూము లకు హక్కు పత్రాలిస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటుందని, అందరికీ ఇవ్వ కుండా కొందరికే ఇచ్చి చేతులు దులుపుకునే కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం చేయకూడదని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు భూముల సమస్య మళ్లీ పునరావృతం కాకుండా అందరికీ హక్కుపత్రాలు ఇస్తున్నామని చెబుతూనే ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అటవీ సరిహ ద్దులలో సర్వేలు చేసిన ప్రతి గిరిజనులకు అర్హులుగా గుర్తించిన లిస్టులో పేర్లు లేవని చెబుతున్నారని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మళ్లీ పోడు సమస్య లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులచే విచారణ జరిపించి సాగు చేస్తున్న వారికి హక్కు పత్రాలు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని వారు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి పోడు భూముల హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో భూ సర్వేలు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు శంకర్‌నాయక్, మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు సైదులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : దరఖాస్తు చేసిన ప్రతి గిరిజనులకు పోడుపట్టాలు ఇవ్వాలి సీపీఎం మండల కార్యదర్శి బి శివ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌కి సీపీఎం ఆధ్వర్యంలో పోడు భూములపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు సాగుచేస్తున్న గిరిజనులకు అంద రికీ పోడు పట్టాలిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేడు కొంతమందికే పట్టాలిచ్చి తూ తూ మాత్రం చేసే పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయి లో పారదర్శకంగా పట్టాల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజనులు ఇతర కులస్తులు ఫారెస్టు భూమిని నమ్ముకొని చాలా ఏండ్లుగా సాగుచేసుకుని జీవనం కొనసాగి స్తుందంటే పేదలకు పట్టాలి ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా గిరిజనులకు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పట్టాఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ప్రజల్ని సమీకరించి సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎండీ సలీం, బాలపీర్, నాయకులు సేవ్యనాయక్, బత్తిని రాజు, శివ, అంజి, సతీష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

విద్యార్థినిలు బాల్యవివాహాలపై అప్రమత్తంగా ఉండాలని సిటీ ఇన్చార్జి ఏఎస్ఐ ఇందిరా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని సాయినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అపరిచిత వ్యక్తుల వల్ల వచ్చే ఇబ్బందులు తదితర అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు మోసపూరిత మాటలు చెప్పే వ్యక్తులను నమ్మి మోస పోవద్దని సూచించారు. బాలికలకు ఎలాంటి ఆపద వచ్చిన షీ టీమ్‌కు లేదా 17 సమాచారమందించి సహాయం పొందాలని సూచించారు. షీ టీం సభ్యులు వెంకటనాయక్, పాండు,సభ్యులు రోజా, హెచ్ ఎం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 31 లోపు ఆన్లైన్లో నమోదు చేయాలి

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థుల్లో శాస్త్రీయతను వెలికి తీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిది ద్దేందుకు అవకాశం ఉన్న ఇన్స్పైర్ నామినేషన్లు ఆగస్టు31 లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 6-10 వరకు చదువుతున్న విద్యార్థుల నుంచి 5నామినేషన్లు తప్పక నమోదు చేయాలని డీఈవో తెలిపారు. వివాలరకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి 9989921105 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

సుంకిరెడ్డి రాకతో కాంగ్రెస్ కార్యకర్తలలో కొత్త జోష్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎస్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సోమవారం ఢిల్లీలో పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో కల్వకుర్తి నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త జోష్ కనిపిస్తుంది. సుంకి రెడ్డి కాంగ్రెస్‌లో చేరికను నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. నియోజవర్గంలో గతఎనిమిది నెలలుగా ఐక్యత ఫౌండేషన్ పేరుతో సామాజిక సేవ కార్యక్రమాలతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతగానో కృషి చేశారు. అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజల ఆదరాభి మానాలు చూరగొనడంతో ఆయనను పార్టీ అధిష్టానం కాంగ్రెస్‌లోకి చేర్చుకుంది అనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఆయన పార్టీలో చేరకముందే నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అండగా నిలిచారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభం

నవ తెలంగాణ- వెల్దండ



మండల పరిధిలోని బర్కత్ పల్లిలోని ఆరోవార్డులో బుధవారం గ్రామ సర్పంచ్ బీరయ్య, చెరుకూరు మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. గ్రామంలో శాశ్వత మురుగునీటి సమస్య పరిష్కారం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. త్వరితగ తిన పనులు పూర్తిచేసి గ్రామస్తులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ముందుకు తీసుకొస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యురాలు కళమ్మ, జంగయ్యయాదవ్, నాయకులు మల్కేడి రాజు, కేంచరాజు, ధ్యాప శ్రీకాంత్‌రెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టును దూషించిన వారిపై చర్య తీసుకోవాలి

అచ్చంపేట : రిపోర్టర్ లక్ష్మయ్య (నవతెలంగాణ) వార్త సేకరణ కోసం బుధవారం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా తాసిల్దార్ తన పర్మిషన్ లేకుండా కార్యాలయానికి ఎలా వస్తావు బయటికి వెళ్లిపో అంటూ దురుసుగా ప్రవర్తించిన తాసిల్దార్ శైలేంద్ర కుమార్‌పై చర్య తీసుకోవాలంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీను, జాతీయ కౌన్సిల్ సభ్యులు ధూమర్ల భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పందిరి శ్రీధర్, కో-శాధికారి వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంపై కలెక్టర్ తీసుకెళ్తామన్నారు. లేదంటే కార్యాలయం ఎదుట జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో నిరసన నిర్వహిస్తామని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ముక్కిడిగుండం గ్రామానికి 30మంది బాలునాయక్, దేశవత్ నానునాయక్, కొడవత్ లక్ష్మణ్, కేతావత్ సక్రు బాలు, శారద, చిన్నమల్లయ్య, కేతవత్ శంకర్, లౌడియా బాల్నాయక్, దేశవత్ సక్రు, దేశవత్తు రామదాస్, వావుద్య రామచందర్, మెగావత్ బాలాజీ, కేతా వత్ బాలు, దేశవత్ రవి, కేతావత్ సేవ్య, కొడావత్ దశరథం, లావుడ్య రాజు, గణేష్, లావుడ్య ఇలా, దశవతర నాయక్, సాతాపురం మల్లేష్, దేశవత్ ము నియా, కడవత్ బాబు, లావుడ్య చిన్న శంకర్, దేశవత లక్ష్మణ్, కేతావత్ సేవ్య ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మె ల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



జిలుగ పంట పరిశీలన



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రైతులు జిలుగ పంటను వేయడం వల్ల పలు లాభాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ రైతులకు వివరించారు. బుధవారం మండల కేంద్రంలోని వజ్రం నాగరాజు అనే రైతు వేసిన జిలుగా పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజీలుగా వేసుకోవడం ద్వారా నేలకు పచ్చి రొట్టె ఎరువులు అందరమే కాక పంట దిగుబడి అధికంగా రావడం జరుగుతుంది, జీలగ విత్తనాలను చౌడు భూముల్లో వరి పండించే భూముల్లో మరియు చిలక పొలాలలో నల్లరేగడి పొలాలలో వేసుకో వడానికి అనుకూలమని, ఈ విత్తనాలు ఎకరానికి 10 నుండి 12 కిలోల విత్తనం ఇసుకలో కలిపి చల్లడం వలన పొలం అంతా సమంగా పండుతుంది, దీనిని పూత దశలో కలియ దున్నడం వలన ఎకరానికి 9 నుండి 10 టన్నుల పచ్చి రొట్టె ఎరువులు లభిస్తుంది మరియు భూసారం బాగా పెరుగుతుంది, వాటి వేళ్ల ఎక్కువ లోతుకు వెళ్లడంతో భూమి లోపలి పొరలలో నిక్షిప్తమైన అనేక పోషకాలను వెలికి తెచ్చి లభ్య రూపంలో పంటలకు అందిస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో ఎన్ఐఆర్డీ బృందం పర్యటన



నవతెలంగాణ -బల్మూరు

హైదరాబాదు ఎన్ఐఆర్డీ శిక్షకుల బృందం బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామాన్ని పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ.. చెంచులకు అమలవుతున్న పథకాల తీరును వారి జీవన విధానం.. అమలుతీరును గ్రామంలోని చెంచులను ఇంటిం టికీ తిరిగి పరిశీలించి వారితో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 55మంది శిక్షకులు తొమ్మిది రాష్ట్రాల నుంచి వచ్చి రాష్ట్రంలో అమలు జరుగుచున్న పథకాల గురించి చెంచు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్వాడీ పాఠశాల సందర్శించి అమ లవుతున్న పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సర్పంచ్ రేవతి, డీఆర్డీవో నర్సింగరావు, అదనపు డీఆర్‌డీవో శ్రీమతి రాజేశ్వరి, డీఎల్‌పీవో వెంకటయ్య, ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో దేవన్న, ఎంపీవో చంద్రశేఖర్, మహిళా సంఘం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మల్లేష్ పాల్గొన్నారు.

పాలెం పెంటోని చెరువు నుంచి నీటి విడుదల

నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలో పాలెంలో పెంటోని చెరువులో ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ గోవింద్ లావణ్య నాగరాజు వానకాలం దృశ్య రైతులు పంటలు పండించేందుకు చెరువు నుంచి నీటి విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా మిషన్ కాకతీయ ద్వారా గ్రామంలో చెరువును నీటితో నింపి దాదాపు చెరువు కింద ఉన్న టువంటి వెయ్యిఎకరాల పంటను పాలెం, లింగసానిపల్లి గ్రామ రైతులు పండించేందుకు వీలు కల్పించినటువంటి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సర్పంచ్ బోనాసి సుగుణ మ్యాలక్ష్మయ్య, ఉప సర్పంచ్ రాములు, రైతు సంఘం సమన్వయ సమితి కమిటీ కన్వీనర్ బుర్రియా దవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య, రవీందర్‌రెడ్డి, సొప్పరి రాములు, స్వామి, సంధ్యాశ్రీనివాసులు, అరుణ, శంకర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోవిందు, శ్రీనివాసులు, బుర్రిసుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా యువజన క్రీడల అధికారిగా సీతారాం

నవ తెలంగాణ -కందనూలు

నూతన జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా వి సీతారాం బాధ్యతల స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్జీఎఫ్ సెక్యూరిటీ ఎం పాండు, వివిధ క్రీడా సంఘాల నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా వి సీతారాంను అభినందించారు. జిల్లా సీనియర్ వ్యాయామ ఉపా ధ్యాయులు ప్రసాద్‌గౌడ్, శేఖర్‌బాబు, యాదయ్య, పుల్యానాయక్, మల్లయ్య నాగేశ్వర్,పాండు, రమేష్, సూర్యనారాయణ, లక్ష్మణ్, ప్రసాద్, రమేష్ కుమారస్వామి, శ్రీధర్, రామకృష్ణ, స్వరూప, చంద్రకళ, శిరీష, సుభాషిని అభినందించారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సిబ్బంది ఎంజే అమరేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్ ఎం కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు

కష్ట కాలంలో కాపాడిన వారిని గుర్తించాలి

నవతెలంగాణ- కోడేరు

కొల్లాపూర్‌లో కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన నాయకుడిని గుర్తించాలని మండల కాంగ్రెస్ ర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగా కిరణ్ కుమార్ అన్నారు. కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చింత లపల్లి జగదీశ్వర్ రావు కొల్లాపూర్ నియోజక వర్గంలో కనివిని ఎరుగని రీతిలో లక్ష మందితో మనఊరు- మనపోరు భారీ బహిరంగ సభ నిర్వహించి కొల్లాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ తీసుకున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం డిజిటల్ కాంగ్రెస్ సభ్యత్వలతో రాష్ట్రంలోనే మూడవ స్థానంలో, అదేవిధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజక వర్గం తర్వాత, 2వ స్థానంలో కొల్లాపూర్‌లో 54 వేల పైచిలుకు సభ్యత్వలను నమోదుచేసి కొల్లాపూర్ నియోజకవర్గంను రాష్ట్రంలోనే కీర్తిప్రతిష్టలు, ప్రత్యేక గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రములో అడుగు పెడుతున్న సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి 10వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకెళ్లి ఘన స్వాగతంపలికిన ఘనత సీజేఆర్ దేనని అన్నారు.చింతలపల్లి జగదీశ్వర్‌రావు నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని తన భుజాలపై వేసుకొని గ్రామ గ్రామాన తిరిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారు. కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కొత్తగా వచ్చేవారికి ఇస్తే చూస్తూ ఊరుకోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మిద్దె శాంతయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్ కుమార్, ఎంపీటీసీ మిద్దె దేవమ్మ, గ్రామ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మండల సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నాగేంద్రం, వేణుగోపాలస్వామి, పసుపుల గ్రామ ప్రధాన కార్యదర్శి మిద్దె రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సురామోని హుస్సేన్న, నాయకులు, కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మహాబలేశ్వర్ స్వామికి ప్రత్యేక పూజలు

జోగులాంబ గద్వాల : మహారాష్ట్ర కృష్ణా నది జన్మస్థలమైన మహాబలేశ్వర ంలోని మహాబలేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధ వారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. భారతదేశ తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం సీఎం కేసీఆర్ పాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతూ అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో , సుఖసంతోషాలతో నిం డు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంబడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ విజయ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి : కలెక్టర్, ఎస్పీ



మక్తల్ : మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలనకు హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోరం (హెచ్‌ఆర్‌ఏసీఎఫ్) సంస్థ కృషి చేయాలని కలెక్టర్ కోయ హర్ష, ఎస్పీ వెంకటేశ్వర్లు, సీనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాస్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టరు ఎస్పీతోపాటు జడ్జీలను మర్యాదగాపూర్వకంగా కలిసి మన హక్కుల పరిరక్షణపై సభ్యులు చర్చించారు. సమాజంలో పౌరుల హక్కులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి తరపున సంస్థ కృషి చేయాలని సూచించారు. సమాజానికి, ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరించాలన్నారు.సంస్థ బృందం మాట్లాడుతూ.. మానవ హక్కుల పరిరక్షణకు తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కనీస హక్కులను కల్పించిందని, వాటి పరిరక్షణ కోసం కృషి చేస్తామని అన్నారు. సమాజంలో అవినీతి నిర్మూలన కోసం తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీరామ్, ఉపాధ్యక్షులు గవినోళ్ల జైపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ రావు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి : ఎస్పీ

నారాయణపేట టౌన్ : జిల్లాలో మైనర్ బాలలను ఎవరైనా బడిమానిపించి వెట్టిచాకిరి చేయిస్తే అది నేరంగా పరిగణింప బడుతుందని అందుకు కారకులైన వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. జులై 01 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ 9 నిర్వహణపై బుధవారం డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వరంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ ,చైల్డ్ లైన్, బాల రక్ష భవన్, సఖి సెంటర్, వివిధ శాఖల అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ నియమించిన పోలీస్ సిబ్బందితో పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలలు బాలకార్మికులుగా పని చేస్తున్న వ్యవసాయ పనులలో ,గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్‌లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో కార్మికులుగా పనిచేస్తూన్న, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్లలో, మరే ఇతర ప్రదేశాలలో ఉన్న తప్పిపోయిన, వదిలివేయబడిన, పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా స్టేట్ హోంకు పంపించడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల బంగారు భవిష్యత్‌ను నాశనం చేయొద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలను బడి మాన్పించి పనులకు పంపిస్తే అట్టి వారిపై కూడా కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ ముస్కాన్-9 టీం కు ప్రత్యేకంగా ఎస్సై, నలుగురు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ స్మైల్-09 నిర్వహించి జిల్లాలో బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల



అధికారులు సమన్వయంతో పని చేసి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్, డీఎం అండ్ హెచ్‌ఓ డా. రామ్ మనోహర్ రావు,డీడబ్ల్యూఓ వేణుగోపాల్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, విద్యాసాగర్, సీడబ్ల్యూసీ రాధా,కమల, పంచాయతీ రాజ్ ఆఫీస్ సుధాకర్, ఆపరేషన్ స్మైల్ టీం ఎస్సైలు చంద్ర శేఖర్, సుధా మాధురి, వసంత, సఖి సెంటర్, లీగల్ అడ్వైసర్ పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాడ్స్‌ల భౌతిక పరిశీలన





జోగులాంబ గద్వాల : ఈవీఎం, వీవీప్యాడ్‌ల పరిశీలన విజయవంతం గా పూర్తయినందున రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోల్ నిర్వహిం చినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని ఈవీఎం పాత గోదాంలో భౌతిక పరిశీలన పూర్తికా వడంతో వివిధ రాజకీయ పార్టీల అధ్వర్యంలో మాక్ పోల్ నిర్వహించే కార్యక్ర మాన్ని పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు .. ఈ వీ ఎం లు , వీవీ ప్యాడ్స్ ఫస్ట్ లెవెల్ (ఎఫ్‌ఎల్‌సీ)బౌతిక పరిశీలన ఈసీ ఎల్ హైదరా బాద్ నుంచి వచ్చిన 9 మంది బృందం చే మొదటి స్థాయి పరిశీలన పూర్తి చేసి, రాజకీయ పార్టీల ప్రతినిధుల ఎంపిక ద్వారా యాదృచ్ఛికంగా తీసుకో బడిన ఈ వీ ఎం లు , వీవీ ప్యాడ్స్ మాక్ పోల్ నిర్వహించారు. 1 ఈవీఎం క్యాసెట్ 1200 ఓట్లు, 2 ఈవీఎం 1000 ఓట్లు, 2 ఈవీఎం 500 ఓట్లు పోలయ్యా యని, వీవీ ప్యాట్లఅన్ని బ్యాలట్ స్లిప్‌లు సీయు పలి తంతో విజయ వంతంగా ఉన్నాయని, రాజకీయ పార్టీల సంతృప్తితో ఎఫ్ఐసీ ప్రక్రియ విజయ వంత మైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాములు , సూపరింటెండెంట్ వరలక్ష్మి, నరేష్,హైదరాబాద్ నుంచి వచ్చిన తొమ్మిది మంది బృందం,వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సామగ్రి పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఎఫ్ ఎల్ సీ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సామగ్రి పరిశీలనకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి వచ్చే నెల7 వరకు జరిగే ఎన్నికల సామగ్రి 3000 ఈవీఎం,లు బీయు,సీయు, వీవీ ప్యాట్స్ పరిశీలన ఇంజినీరింగ్ అధికారుల సమక్షంలో పాల్గొనే రాజకీయ పార్టీల ప్రతినిధిలకు ధ్రువీకరణ పత్రం వారి ఐడి కార్డు పరిశీలించి లోపలికి పంపాలన్నారు. సిబ్బందికి ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి దానిని వీడియో కవరేజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఏవో నర్సింగరావు ఏఎస్పీ నాగేంద్రుడు, తాహసీల్దార్, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ముస్లిం సోదరులకు బుధ వారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ బక్రీద్ పండుగ సందర్భంగా నారాయ ణపేట జిల్లా పరిధిలో 44 ఈద్గాల ప్రార్థనల దగ్గర బందోబస్తు నిర్వహించడం జరుగు తుందని, జిల్లా పరిధిలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పండుగ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి : ఎస్సై



ధరూరు : ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో మండలంలోని ముస్లిం మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బక్రీద్ పండుగను భక్తిశ్ర ద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపు కోవాలని సూచించారు. ఇదే సందర్భంలో ప్రశాం తతకు భంగం కలగ కుండా పండుగ జరుపుకోవాలన్నారు. గోవధ నిషేధం కారణంగా మండ లంలో ఎక్కడ కూడా గోవులను వధించరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్య లు తీసుకోవాల్సి వస్తుందనిహెచ్చరించారు. మత పెద్దలతో కమిటీని ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

వలలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన యువకుడు



ఊట్కూర్ : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో వేసిన వలలో చిక్కుకున్న వ్యక్తిని ఓ యువకుడు కాపాడిన సంఘటన మండల కేంద్రమైన ఊట్కూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, వ్యక్తిని కాపాడిన శ్రీకాంత్ తెలిపిన వివరాలు ప్రకారం..మండల కేంద్రమైన ఊట్కూర్ గ్రామ చెరువు దగ్గర మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ (బాత్రూం) వెళ్లాడు . అప్పటికే అక్కడ నాలుగైదు మంది పిల్లలు చెరువులో వ్యక్తి మునిగి పోయాడని గమనించి కేకలు వేశారు. దీన్ని గమనించిన శ్రీకాంత్ వెంటనే చెరువులోకి దూకి చెరువులో వలకు చిక్కుకున్న ఊట్కూర్ గ్రామానికి చెందిన చాపలి బాలప్పను చెరువులో నుంచి బయటికి తీసి వ్యక్తి ప్రాణాన్ని కాపాడినట్లు స్థానికులు తెలిపారు. సాహసంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన శ్రీకాంత్‌ని ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు అభినందించారు.

50వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

- బుధవారం వంటావార్పు



నారాయణపేట టౌన్ : కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో కోటకొండ గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంనాటికి 50వ రోజుకు చేరాయి. దీక్షలను ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వంటావార్పు, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు బీ. రాము అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పీ.రంగారావు, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, హర్షవర్ధన్ రెడ్డి , పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వెంకట్రా ములు, సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామారెడ్డిలతో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లా డారు. నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామ మైన కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గత 50 రోజులుగా రిలే దీక్షలు కొనసా గుతున్నా స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కోటకొండ మండలంపై స్థానిక ఎమ్మెల్యే స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మీ క్యాంప్ ఆఫీస్ కి వచ్చే ఒక మనిషిని కూడా కలిసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఎమ్మెల్యే అనుకుంటే నారాయణపేట నియోజకవర్గంలో కోటకొండ, గార్లపాడు , కాన్కుర్తి మూడు మండలాలను ప్రకటించవచ్చునని, కానీ ఆయన ఇవేవీ పట్టించుకోకుండా ఏదో తెలంగాణ అభివృద్ధి చేసాం అని చెప్పుకుంటూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకుండా వ్యవహరించడం చూస్తుంటే ప్రజల సంక్షేమాన్ని విస్మరించడమేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాట్లు ప్రక్రియలో ఎక్కడ తీర్మానాలు తీసుకున్నట్టుగా లేదని, కానీ మన ఎమ్మెల్యే మండలాలు కావాలంటే తీర్మానాలు తీసుకురావాలని కొత్త మెలికలు పెడుతున్నారని ఎద్దేవాచేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెండు కొత్త మండలాలను ప్రకటించినప్పటికీ కోటకొండ గ్రామాన్ని మండ లంగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే ఎందుకు వెను కడుగులు వేస్తున్నారో అర్థం కావడంలేదని అన్నారు. ఇప్పటికైనా అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మిగతా 2 మండలాలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో చుట్టుపక్కల ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు. అవసరమైతే ఎమ్మెల్యేని అడ్డుకొని ఉద్యమాన్ని తీవ్రం చేస్తామన్నారు. 50వ రోజు దీక్షలో 2002-2003 10వ. తరగతి జెడ్పీహెచ్ఎస్ విద్యా ర్థులు కూర్చున్నారు. అంతకుముందు గ్రామంలో విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. హన్మేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్, ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి, బలరాం, గోపాల్, బీ.రాము, బీజేపీ రాష్ట్ర నాయకులు కెంచి శ్రీనివాస్, సర్పంచ్ జయలక్ష్మి, ఎంపీటీసీలు అనసూయ, కె.సునీత, మండల కోకన్వీనర్ కె.కాశీనాథ్, బీ.యాదగిరి, ఎడ్ల రాజు, సకా ప్రవీణ్. మాల బాలప, వెంకట్రాములు. హాజీ, ప్రతాప్. కృష్ణ ,ప్రశాంత్, సుధాకర్, దస్తప్ప ,లక్ష్మయ్య, సౌజన్య, సలీం, ఏ. నర్సింహులు, చేనప్ప యాదవ్,రవి , మల్లేశ్, హాజి, చెన్నారెడ్డి,అంజి,రామచందర్ పాల్గొన్నారు.



మంచు లక్ష్మికి కృతజ్ఞతలు



ధరూర్ : ధరూర్ మండలంలో మూడు గ్రామాలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి కృతజ్ఞతలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. టీచ్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధరూరు మండల కేంద్రంలోని కురవ వీధి, కొత్తపాలెం, ఉలవపాడు గ్రామంలో 3 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకునేందుకు ఆ సంస్థ ఫౌండర్, సినీనటి మంచు లక్ష్మీ ముందుకు వచ్చినట్లు సమాచారం. గద్వాల్‌కు చేరుకున్న మంచులక్ష్మీ కలెక్టర్ వల్లూరు క్రాంతితో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య, కంప్యూటర్ క్లాస్ తదితర మౌళిక వసతులు కల్పించనున్నారు. ఆమెకు ఎప్పుడు రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు.

డబుల్ బెడ్రూం ఇవ్వాలని వినతి



ధరూర్ : ఎల్ల తరబడి పనిచేస్తున్న తమకు ప్లాట్లతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ..జర్నలిస్టులు బుధవారం తాహసీల్దార్ నరేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విలేఖరి రహీం దర్‌రెడ్డి, జిల్లా దళిత జర్నలిస్టుల పోరం అధ్యక్షులు వెంకటన్న, విలేకరులు నర్సిములు , శాంతిరాజు , రవి, రాము డేవిడ్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత అధికారిని నియమించాలి



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో శాశ్వత అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను నియమించాలని ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల బాధితులతో కలిసి ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ద్వారా నమోదు చేసుకున్న క్లెయిమ్స్ రెండు సంవత్సరాలు గడుస్తున్న కార్మికుల ఖాతాలో నిధులు జమకాలేదని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ నాయకులు, భవన, నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ధరూర్ : మండలంలోని బూరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండ్ల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతు ంద న్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు ఉచితంగా యూని ఫామ్, భోజన సౌకర్యం పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా రుపు రేఖలు మార్చి డీఎల్ఎక్స్ , తాగునీటి సౌకర్యం డిజిటల్ క్లాస్ అన్ని వసతులతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చి ఇంగ్లీష్ విద్యను కూడా ప్రతి ఒక్క విద్యార్థి చదువుకున్న లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి, ఎమ్మెల్యేల పరిరక్షణలో విద్యారంగం సంబంధించిన కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ రెడ్డి, మహిళ నాయరాలు రాధా మధుమతి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రైతన్నల ధర్నా..



ధన్వాడ : కోయిల్ ప్రాజెక్టు కాల్వపై రైతులకు రాకపోకలకు బ్రిడ్జీ నిర్మాణ పనులు చేపట్టాలంటూ బుధవారం కొండ్రంపల్లి గ్రామంలోని కోయిల్ సాగర్ కాల్వ పనుల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీపీఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. వెంకటేష్, గ్రామ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ కొండ్రోనిపల్లి గ్రామం నుంచి చుట్టూ పక్కల గ్రామాల రైతులకు కోయిల్‌సాగర్ కాలువపై వెళ్లేందుకు గతంలో నైజాం కాలంలో బ్రిడ్జీ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. దీంతో గతంలో రైతులకు ఆయా పంట పొలాలకు వెళ్లడానికి అవకాశం ఉండేదని పేర్కొన్నారు. గ్రామం నుంచి గోటూరు గ్రామ పాఠశాలకు వెళ్లేందుకు కూడా విద్యార్థులకు అవకాశం లేకుండా చేశారన్నారు. ప్రస్తుతం కాలువ నిర్మాణ పనులు మాత్రమే చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కోయిల్ సాగర్ కాల్వపై రాకపోకలకు బ్రిడ్జీ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం అక్కడికి చేరుకున్న కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఏఈ సమిత్‌ఖాన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ విషయాన్ని కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఎస్ఈ దృష్టికి తీసుకెళ్తానని ఏఈ రైతులకు తెలిపారు. అలాగే బ్రిడ్జీ నిర్మాణ పనులు చేపట్టాలని కొండ్రోనిపల్లి గ్రామస్తుల రైతుల ఆధ్వర్యంలో సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సిములు, వార్డు సభ్యులు సుధాకర్, వెంకటయ్య ఎంపీటీసీ బాలరాజ్, రైతులు శ్రీని వా సులు, సంజీవరెడ్డి, వెంకటరెడ్డి ,నాగిరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేయాలి : మండల అభివృద్ధి అధికారి



ఉండవల్లి : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. బీసీ కుల వృత్తులను ప్రతిపాధించిన అరులైన వ్యక్తులను ఎంపిక చేయాలని మండల అభివృద్ధి అధికారి రమణరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం మానవపాడు మండలపరిషత్ కార్యాలయంలో అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో అప్లై చేసు కున్న అభ్యర్థులను గ్రామాల్లో అర్హత ఉన్న వారిని గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మొదటగా వికలాంగులు, విడోలు, ఒంటరి మహిళలను గుర్తించి ఎంపిక చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఎవరైతే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని విచారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి , సూపరింటెండెంట్ రామకృష్ణ , ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కులవత్తుల వారిని గుర్తించండి : ఎంపీడీవో

గట్టు : కులవత్తుల వారిని గుర్తించాలని ఎంపీడీవో చెన్నయ్య సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చెన్నయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి బీసీ లోన్లకు దరఖాస్తు పెట్టిన వారిని గుర్తించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించార. గట్టు మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి మొత్తం 15 కులాలకు సంబంధించిన 1034 దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.